www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 28 నవంబర్ 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

అల్లుకున్న అపాయం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద సావం శివారు కాలనీలో విద్యుత్ స్తంభానికి తీగ జాతి మొక్కలు ప్రమాదకరంగా అల్లుకున్నాయి. దీంతో విద్యుత్ వైర్లకు పాదుల తీగలకు తాకితే వాటి ద్వారా విద్యుత్ ప్రవాహం రావచ్చునని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పిచ్చి మొక్కలు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యుత్ స్తంభానికి అల్లుకున్న పాదులు

యువగళం ప్రారంభం

- పాదలాడ నుంచి లోకేష్ యాత్ర
- భారీగా తరలి వచ్చిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి- రాజోలు, మామిడికుదురు, అమలాపురం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర మళ్లీ ప్రారంభమైంది. చంద్రబాబు అరెస్ట్ అనంతరం నిలిచిన పాదయాత్ర 79 రోజుల సుదీర్ఘ విరామం అనంతరం సోమవారం రాజోలు మండలం పొదలాడ నుంచి యాత్రాను లోకేశ్ ప్రారంభించారు. పాదయాత్ర పున్ణప్రారంభం సందర్భంగా పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పొదలాడకు చేరుకున్నారు. గతంలో నిర్దేశించిన మార్గంలో కాకుండా ఈ సారి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రాజోలు, పి.గన్నవరం, అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ నగరం, కాకినాడ గ్రామీణం, పిఠాపురం, తుని నియోజకవర్గాల మీదుగా యాత్ర సాగేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. పాదయాత్రలో భాగంగా రాజోలులోని తాటిపాక సెంటర్లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సంక్షోభాలు, పోరాటాలు టిడిపికి కొత్త కాదన్నారు. 10 ఉమ్మడి జిల్లాల పరిధిలో 2,853 కిలోమీటర్ల మేర ఇప్పటికే పాదయాత్ర చేశానన్నారు. అన్ని రంగాల వారి సమస్యలను తెలుసుకున్నానని తెలిపారు. చంద్రబాబుపై, తనపై వందల కేసులు పెడుతున్నారన్నారు. వాటికి భయపడేది లేదన్నారు. వైసిపి పాలనలో దళితుల మానప్రాణాలకు రక్షణ కరువైందన్నారు. ఎంత మంది ఎస్సి బిడ్డలను పొట్టన పెట్టుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జగన్‌కి రెండు బటన్స్ ఉంటాయని,బ్లూ బటన్ నొక్కగానే ఖాతాలో రూ.10 పడుతుందని, రెడ్ బటన్ నొక్కగానే అదే ఖాతా నుంచి రూ. 100 మాయవుతుందన్నారు. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు, బస్‌ఛార్జీలు మూడుసార్లు పెంచారన్నారు. చెత్తపై కూడా పన్నులు వేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని చెప్పి జగన్ మోసం చేశాడన్నారు. జాబ్ క్యాలెండర్ జాడే లేదన్నారు. డిఎస్‌సిని పూర్తిగా మరిచారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి మహాశక్తి ప్రకటించారన్నారు. ఈ పథకాలను ఒక్కొక్కటిగా ఆయన వివరించారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ, ప్రయివేటు, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు ఇస్తామని ప్రకటించారు. పెండింగ్ పోస్టులన్ని భర్తీ చేస్తామన్నారు. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నారన్నారు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు అన్నారు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి, టిడిపి అండగా ఉంటుందని పిలుపునిచ్చారు. తాను అధికారంలోకొచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇసామన్నారు.

పొదలాడలో లోకేష్ పాదయాత్ర(ఇన్‌సెట్‌లో తాటిపాక సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతున్న లోకేష్

లోకేష్‌కు హారతులు పడుతున్న మహిళలు

వికలాంగునితో మాట్లాడుతూ....

ఒఎన్‌జిసి ప్రమాద బాధితులను ఆదుకుంటాం

యువగలం పాదయాత్రలో పి.గన్నవరం నియోజకవర్గం నగరం గ్రామానికి చెందిన ఒఎన్‌జిసి, గెయిల్ బాధితులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. 2014 జూన్ 27న జరిగిన అగ్నిప్రమాదంలో 22 మంది చనిపోయారని, అనేకమంది క్షతగాత్రులయ్యారని తెలిపారు. గెయిల్ యాజమాన్యం బాధితులు, గ్రామస్తులకు అప్పట్లో ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడారు. ప్రమాదం జరిగిన పదేళ్లయినా ఒఎన్‌జిసి, గెయిల్ అధికారులు ఇప్పటివరకు బాధితులను ఆదుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కష్టనష్టాలు ఉన్నప్పటికీ దేశాభివృద్ధి దృష్ట్యా ఇక్కడ ప్రజలు ఒఎన్‌జిసి, గెయిల్ సంస్థలకు సహకారం అందిస్తూ వస్తున్నారు. ప్రమాదం సంభవించినపుడు బాధితులను ఆదుకోవాల్సిన పూర్తి బాధ్యత చమురు సంస్థలదేనన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక పేలుడులో ధ్వంసమైన దేవాలయాలు, ముస్లిం పంజాల స్థానంలో కొత్తవి నిర్మిస్తామని, ఒఎన్‌జిసి, గెయిల్ అధికారులతో మాట్లాడి బాధితులు, నగరం గ్రామస్తులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలుచేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. పాదయాత్రలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, నాయకులు హరీష్‌మాథూర్, నిమ్మకాయల చిన్నరాజప్ప, చిక్కాల రామచంద్రరావు, అయితాబత్తుల ఆనందరావు, రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎస్.లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ శుక్లా

వేగంగా స్పందన అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన, జగనన్నకు చెబుదాం వినతులను పరిష్కరించడంలో అలసత్వం తగదని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన-జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, డిఆర్ఒ సిహెచ్ సత్తిబాబుతో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, గ్రామ వార్డు సచివాలయ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అధికారులు తమ వద్దకు వచ్చిన వినతులకు నాణ్యతతో కూడిన సత్వర పరిష్కార మార్గాలు చూపాలన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖలు వారి లాగిన్‌లోకి వచ్చిన ఫిర్యాదులను 24 గంటల్లో ఓపెన్ చేయడం లేదని రాష్ట్రస్థాయి టీములు దీన్ని మానిటర్ చేస్తున్నాయని చెప్పారు. జిల్లా అధికారులు ఏ రోజు వచ్చిన ఫిర్యాదులను ఆ రోజునే ఓపెన్ చేసి సంబంధిత క్షేత్రస్థాయి అధికారులకు పంపాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఒకే సమస్యపై అర్జీలు పునరావతం అయితే అర్జీదారుని పిలిపించి ఆ సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏ కారణంతో పరిష్కారం చూపలేకపోతున్నారో స్పష్టంగా ఫిర్యాదుదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్పందనకు 166 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, ఐసిడిఎస్ పీడీ జివి.సత్యవాణి, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి కె.భీమేశ్వర్, డిఎం హెచ్ఒ ఎం.దుర్గారావుదొర, డిసిహెచ్ఎస్.పద్మశ్రీరాణి, డిపిఒ వి.కృష్ణకుమారి, సిపిఒ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసుబాబు, ఆర్‌డబ్లుఎస్ ఎస్ సిహెచ్ఎన్‌వి.కృష్ణారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి, డిఎస్ఒ ఎ.పాపారావు పాల్గొన్నారు.

ఆడదాం ఆంధ్ర మస్కట్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జెసి

ఆడుదాం ఆంధ్ర మస్కట్ ఆవిష్కణ

ప్రజాశక్తి-అమలాపురం

ఆడుదాం ఆంధ్ర పోస్టర్, మస్కట్‌ను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఆవిష్కరించారు. గోదావరి భవన్‌లో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల రిజిస్ట్రేషన్ సోమవారం నుంచి ప్రారంభిస్తున్నారని.. ఆసక్తి ఉన్న క్రీడాకారులు డిసెంబర్ 13 వరకు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని 15 ఏళ్లకు పైబడిన క్రీడాకారులు సమీపంలోని గ్రామ/వార్డు సచివాలయాల్లో లేదా 1902కి కాల్ చేయడం ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చనన్నారు. ఐదు క్రీడాంశాలలో గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3 వరకు క్రికెట్, వాలీబాల్, బ్యాట్మెంటన్ డబుల్స్, ఖోఖో, కబడ్డీ పోటీలు జరుగుతాయన్నారు. పోటీలో విజేతలకు సర్టిఫికెట్లు ట్రోఫీలు పతకాలు అందజేస్తామని తెలిపారు. నియోజకవర్గం జిల్లా రాష్ట్రస్థాయి విజేతలకు ప్రత్యేక నగదు బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, డిఆర్ఒ సిహెచ్ సత్తిబాబు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు సురేష్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న. ఆడుదాం ఆంధ్ర క్రీడా టోర్నమెంట్‌కు బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఎంపిడిఒ నాతి బుజ్జి తెలిపారు. 15 ఏళ్ల పైబడిన ఆసక్తిగల యువతీ యువకులు గ్రామ సచివాలయంలో నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు ఈ పోటీలలో, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో కబడ్డీ ఆటల కోసం 1902కి కాల్ చేసి, సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు.

నేడు లోకేష్ పాదయాత్ర ఇలా..

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం, ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంగళవారం లోకేష్ యువగళం పాదయాత్ర సాగనుంది. ఉదయం 8.00 గంటలకు పేరూరు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుంది. పేరూరు క్షత్రియ కల్యాణ మండపం వద్ద ఆక్వా రైతులతో లోకేష్ భేటీ అవుతారు. అమలాపురం హైస్కూలు సెంటర్‌లో బిసిలతో సమావేశం, క్లాక్ టవర్ సెంటర్‌లో చేనేత కార్మికులతో సమావేశం, ముమ్మిడివరం గేటు వద్ద వికలాంగులతో, పుల్లయ్య రామాలయం వద్ద గంగిరెడ్ల సామాజికవర్గీయులతో, వెంకటేశ్వరస్వామి గుడివద్ద కాపులతో, భట్నవిల్లిలో ఎస్సిలతో, యువతతో సమావేశమవుతారు. భోజన విరామం అనంతరం సాయంత్రం పాదయాత్ర ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుంది. అనాతవరం, గున్నేపల్లి, ముమ్మిడివరంలో స్థానికులతో సమావేశమవుతారు. రాత్రికి ముమ్మిడివరం ఉమెన్స్ కాలేజి వద్ద బస చేస్తారు.

కలెక్టరేట్ వద్ద రూరల్ మండల సర్పంచులు

స్టాంప్ డ్యూటీ బకాయిల కోసం వినతి

ప్రజాశక్తి-అమలాపురం

గ్రామ పంచాయతీలకు రావాల్సిన స్టాంప్ డ్యూటీ బకాయి నగదును పంచాయతీ ఖాతాలకు జమ చెయ్యాలని కోరుతూ సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లాకు జిల్లాకు చెందిన పలువురు సర్పంచులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రేలంగి దుర్గారావు, పొనకల గణేష్, చెల్లుబోయిన నాని, నక్కా చంద్రశేఖర్, చొల్లంగి అప్పాజీ, పందిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోవిడ్ ఎక్స్‌గ్రేషియా మాయంపై విచారణకు ఆదేశం

ప్రజాశక్తి-కాట్రేనికోన

ఆమె భర్త కరోనాతో చనిపోయారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కరోనా డెత్ ఎక్స్‌గ్రేషియా కోసం తిరగని కార్యాలయం, పెట్టని దరఖాస్తు లేదు. జిల్లా స్పందనలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఆమెకు కరోనా పరిహారం అందలేదు. సరి కదా మంజూరైన కరోనా సొమ్మును ఉమ్మడి కలెక్టర్ కార్యాలయంలోనే కాజేవారంటే ఆశ్చర్యం కలగక మానదు. ఈ విషయాన్ని క్రింది స్థాయి అధికారులు దాచిపెట్టిన సమాచార హక్కు చట్టం పుణ్యమా అంటూ కరోనా అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సంఘటనపై కాకినాడ కలెక్టర్ విచారణ ఆదేశించడం గమనార్హం. నడవపల్లి గ్రామానికి చెందిన కొంకి సింహాద్రి కరోనాతో 2021 మే 22న కాకినాడ జిజిహెచ్‌లో మృతి చెందారు. అన్ని ధ్రువపత్రాలతో మృతుడు భార్య మంగాదేవి కోవిడ్ ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసినా సొమ్ము అందలేదు. చివరికి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేశారు. కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం రికార్డుల ప్రకారం ఎస్‌బిఐ ఎకౌంట్ నెంబర్ 30579550429లో ఏడాది క్రితమే రూ.50,000 జమ చేసినట్లు సమాచారం అందించారు. దీంతో బాధితురాలు మంగాదేవి కాకినాడ డిఆర్ఒకు విన్నవించినా, సిబ్బందిని పలుసార్లు కలిసినా సరైన సమాధానం రాలేదు. సిబ్బంది చేతివాటంతో కలెక్టర్ కార్యాలయంలో మాయమైనట్లు తెలిసింది. దీంతో కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా కాట్రేనికోన తహశీల్దారు విచారణ చేయాలని ఈ నెల 23న ఆదేశించారు.

తాగునీరు అందించాలని వినతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

కుళాయిల ద్వారా అందించే తాగునీరు సక్రమంగా అందక కుటుంబాలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ వానపల్లిపాలెంకు చెందిన నల్లా ఆదినారాయణ సోమవారం స్పందనలో అధికారులకు ఫిర్యాదు చేశారు.గ్రామంలోని వినాయక గుడి ప్రాంతంలో ఉన్న కుటుంబాలు తాము పడుతున్న ఇబ్బందులను అనేకసార్లు ఆర్ డబ్ల్యు ఎస్,పంచాయతీ అధికారులకు విన్నవించుకున్నా తమ సమస్యను ఏమాత్రం పరిష్కరించలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఒహెచ్ఆర్ ట్యాంకు తమ ప్రాంతానికి దూరంగా ఉండడం తమకు తాగునీరు వచ్చే పైపులైను ఎగువ ప్రాంతంలో ఉన్న నివాస గృహాల ప్రజలు పంచాయతీ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యాంగా కుళాయిలు వేసుకోవడంతో తమ ప్రాంతానికి తాగు నీరు రాక కుటుంబాల పడుతున్న అవస్థలు అంతా ఇంతా కాదన్నారు. గతంలో జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామంలో కాంట్రాక్టర్ చేసిన పనులు సక్రమంగా చేయకపోవడం కూడా ఒక కారణంగా ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తాము తాగునీటి కొరకు పడుతున్న ఇబ్బందులపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని ఆదినారాయణ అధికారులను వేడుకున్నారు.

30న మండపేట కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 30న ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి తెలిపారు. ఆ రోజు ఉదయం 11.00 గంటలకు నిర్వహించే కౌన్సిల్ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు విధిగా హాజరుకావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో చర్చించబోయే అంశాల అజెండాను విడుదల చేసారు.

'శ్రీనివాస'లో రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి-కాట్రేనికోన

చెయ్యేరు శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలలో నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డివిఎన్ఎస్.వర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రములో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఎం.వెంకటేశ్వరావు విద్యార్థినీ విద్యార్థులకు రాజ్యాంగంపై వివిధ పోటీలు నిర్వహించారు. దీనిలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.పరమేశ్వరావు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రంలో సందీప్ ఎస్.జయలక్ష్మి, బి.రత్నరాజు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోగులకు కిట్లను అందిస్తున్న డాక్టర్

ఎనర్జీ కిట్లను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-మండపేట

టిబి రోగులు ఎనర్జీ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వాహిని ప్రియాంక అన్నారు. సోమవరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో టిబి రోగులకు పౌష్టికాహార కిట్లను ప్రియాంక అందజేశారు. ఈ సందర్భంగా టిబి సూపర్వైజర్ రమణతో కలసి ఆమె మాట్లాడారు. ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్‌లో భాగంగా టిబి మందులు వాడుతున్న రోగులకు 6 నెలల పాటు పవర్ గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో ఎనర్జీ కిట్లు అందజేస్తామన్నారు. రోగులు క్రమం తప్పకుండా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరాజు, ఎల్టీ అన్నపూర్ణ పాల్గొన్నారు.

కార్తీక దీపారాధనలో చైర్‌పర్సన్ రాణి

ప్రజాశక్తి-మండపేట

కార్తీక మాసం సందర్భంగా సోమవారం స్థానిక తర్వాణిపేటలోని శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణి, ఎఎంసి డైరెక్టర్ కొప్పిరెడ్డి పద్మావతి, వైసిపి నాయకులు దూలం చక్రయ్య, వెంకట రమణ, పేరూరి మాధవి, పిన్నెడి కృపావతి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మార్షల్ ఆర్ట్స్ యువతకు బ్రూస్లీ ఆదర్శం

ప్రజాశక్తి - ఆలమూరు

మార్షల్ ఆర్ట్స్‌పై మక్కువ కనబరిచే యువతకు బ్రూస్లీ ఆదర్శం అని ప్రముఖ వ్యాపారవేత్త, టిడిపి సీనియర్ నేత చుండ్రు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కలవచర్లలో మదర్ థెరెసా స్పోర్ట్స్ అకాడమీ ఆవరణలో వ్యవస్థాపక గ్రాండ్ మాస్టర్ టి.అబ్బులు ఆధ్వర్యంలో సోమవారం బ్రూస్ లీ జయంతి వేడుకలను చిన్నారుల కేరింతల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నటునిగా, మార్షల్ ఆర్ట్స్‌కు ఐకాన్‌గా చైనీస్ మార్షల్ విద్యకు ప్రపంచవ్యాప్తంగా తిరుగులేని ఆదరణ సాధించి పెట్టిన కుంగ్‌పూ వీరుడు, మార్షల్ ఆర్ట్స్ ప్రియుల ఆరాధ్య దైవం బ్రూస్ లీ అన్నారు. లీ బతికింది కొన్నేళ్లే అయినా మార్షల్ ఆర్ట్స్‌కు మారుపేరుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. బ్రూస్ లీ మార్షల్ ఆర్ట్స్ వ్యాప్తికి చేసిన కృషిని కొనియాడారు. అనంతరం మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు వివిధ యుద్ధ కళల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ బుంగ ఉదయ్ కుమార్, సీనియర్ మాస్టర్స్ లంకే వెంకటరెడ్డి, నార్గని చంద్రకుమార్, మాస్టర్స్ నిచ్చినకోళ్ల సుబ్రహ్మణ్యం, మెరిపే సత్యకాంత్, ఎస్.రాజు, ఎం.మోషే, వి.సుధీర్, వి.సత్యనారాయణ, ఎల్.కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

అకాడమీలో ప్రముఖ వ్యాపారవేత్త చుండ్రు శ్రీనివాస్

సత్యవతి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

ఇటీవల మరణించని ప్రముఖ వైద్యులు డాక్టర్ పాలడుగు సత్యవతి కుటుంబాన్ని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు సోమవారం పరామర్శించారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ వేగుళ్ల నారయ్యబాబు, పట్టణ సొసైటీ చైర్మన్ పెంకే గంగాధర్ తదితరులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న రాజబాబు తదితరులు

లోకేష్ యాత్రకు తరలిన నాయకులు

ప్రజాశక్తి - మామిడికుదురు

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు నగరం గ్రామం నుంచి టిడిపి, జనసేన శ్రేణులు తరలి వెళ్లారు. నగరంలో 2014 జూన్ 27న గెయిల్ పైప్‌లైన్ విస్ఫోటనంతో 22 మంది చనిపోయారని క్షతగాత్రులకు అప్పట్లో గెయిల్ యాజమాన్యం ఇచ్చిన హామీలు పదేళ్లు కావస్తున్నా అమలు చేయలేదని లోకేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య, మొల్లేటి శ్రీనివాస్, బోణం బాబు, ఎం.నాగబాబు, డివివి. సత్యనారాయణ, జనసేన నేతలు జాలెం శ్రీనివాస రాజా, మద్దాల చంటి, వెంకటేశ్వరరావు, తాతకాపు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అగ్నిప్రమాదంలో వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి -ఐ.పోలవరం

మండలంలోని కొమరగిరి పంచాయితీ లైన్‌పేటలో తాటాకిల్లు దగ్ధమై ఆ ఇంటిలో ఉన్న వృద్ధురాలు మరణించిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకంది. గ్రామానికి చెందిన నాగాబత్తుల వెంకాయమ్మ(80) తన తాటాకింటిలో నిద్రిస్తున్న సమయంలో కిరోసిన్ దీపం అంటుకొని ఇల్లు దగ్ధమయ్యింది. చుట్టుప్రక్కల వారు గమనించి అగ్నిమాపక సిబ్బంది సాయంతో మంటలను అదుపు చేశారు. అప్పటికే ఆమె మరణించింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఐ.పోలవరం ఎస్ఐ సిహెచ్.రాజేష్ తెలిపారు.

ఎసిబికి పట్టుబడ్డ డిప్యూటీ తహశీల్దార్, విఆర్ఒ

ఎసిబికి చిక్కిన డిటి, విఆర్ఒ

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండల డిప్యూటీ తహశీల్దార్, విఆర్ఒ రూ.23 వేలు లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కారు. మండలంలోని సోమరాయణంపేటకు చెందిన రైతు బుద్ధ జయ ఆదినారాయణ లాండ్ రికార్డ్ పని చేసేందుకు మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు, విఆర్ఒ వై.లక్ష్మీదేవి రూ.23 వేలను డిమాండ్ చేశారు. దీంతో ఆ రైతు ఎసిబి అడిషనల్ ఎస్‌పి సౌజన్యను సంప్రదించారు. ఎసిబి అధికారులు వేసిన వలలో వారిద్దరూ సోమవారం చిక్కారు. పాలెం గ్రామంలో రూ.23 వేల లంచాన్ని తీసుకుంటుండగా వారిద్దరినీ ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

బాధితులను పరామర్శిస్తున్న జనసేన నాయకులు

షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - పెద్దాపురం

తాళాలు వేసి ఉన్న ఇంటిలో సోమవారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇంటిలో అన్ని వస్తువులు, దుస్తులు దగ్ధం అయ్యాయి. స్థానిక శోభా థియేటర్ సమీపానికి చెందిన పాత్రికేయుడు, ఇంటి యజమాని విల్సన్ రాయ్, ఆయన భార్య అంగన్‌వాడీ కార్యకర్త ప్రియా రంజనీలు ఇంటిలో లేని సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో వారు కట్టుబట్టలతో మిగిలారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే అగ్నిమాపక అధికారి శ్రీహరి జగన్నాథ్ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. సుమారు రూ.5 లక్షలు ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని బాధితులు తెలిపారు. ఈ ప్రమాదం వార్త తెలిసిన వెంటనే జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మల బాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు పెదిరెడ్ల పద్మావతి, జాగారపు సూర్య కుమారి, మేరీ కుమారి, ప్రవీణ, బేబీ కుమారి, సిఐటియు నాయకులు నీలపాల సూరిబాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ప్రమాదంలో మృతి చెందిన యువకులు(ఫైల్)

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఒడిశాకు చెందిన రంజాన్ కుమార్‌రౌత్ తండ్రి సివిల్ కాంట్రాక్టర్ కావడంతో హైదరాబాదులో స్థిరపడ్డారు. పందిరి రోహిత్ హైదరాబాద్‌లోనే ఉంటున్నారు. వీరు బిటెక్ పూర్తి చేశారు. ఇద్దరూ మంచి స్నేహితులు. రంజన్ కుమార్ తండ్రి అన్నవరంలో సివిల్ పనులు నిర్వహిస్తున్నాడు. వాటిని చూసేందుకు స్నేహితులిద్దరూ ఆదివారం రాత్రి హైదరాబాద్లో ద్విచక్ర వాహనంపై బయలు దేరారు. సోమవారం ఉదయం 7:30 సమయంలో గోపాలపురంలో నేషనల్ హైవేకి చేరుకున్నారు. కరిచర్లగూడెం సమీపంలో గోపాలపురం వైపు వచ్చేసరికి విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీ వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో రంజన్ కుమార్‌రౌత్ (24) అక్కడికక్కడే మృతి చెందాడు. రోహిత్ తీవ్రంగా గాయపడ్డారు. 108 సిబ్బంది రోహిత్‌ను సిహెచ్‌సికి తరలించారు. పరిస్థితి విషమించడంతో రోహిత్ (24) మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ కె.సతీష్‌కుమార్ పరిశీలించారు. మృతదేహాలను దేహాలను కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఎస్‌పి పి.జగదీష్ ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను ఎస్ఐ సతీష్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. హైవే మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. హైవేపై ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి తగిన జాగ్రత్తలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పారిశుద్ధ్య సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి- ముమ్మిడివరం

ఆడిట్ అధికారుల ఆంక్షల పేరుతో తొలగించిన పారిశ ధ్య కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ముమ్మిడివరం నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. కౌన్సిల్ హాల్లో సోమవారం చైర్మన్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. తొలుత 20 అంశాలతో కూడిన అజెండాను ప్రవేశపెట్టి చర్చించారు. ఇటీవల ఆడిట్ అధికారుల ఆదేశాలతో తొలగించిన పారిశుధ్య కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని అధికార ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. బైపాస్ రోడ్డులో అనధికార లే అవుట్ వేయడంతో పంటలకు సాగు నీరందక సాగు రైతులు అవస్థలు పడుతున్నారని ప్రతిపక్ష ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ కౌన్సిల్ దష్టికి తీసుకువచ్చినా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారిని అనుకుని బడ్డీలు, షాపులు పెడుతున్నా పట్టణ ప్రణాళిక అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వార్డుల్లో రహదారులు గోతుల మయంగా మారాయని, కనీసం గ్రావెల్ వేసి పూడ్చాలన్నారు. రూ.4.80 లక్షలతో టెండర్లు పిలిచినా, టెండర్‌దారుడు ఆ పనులు చేపట్టక పోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. కౌన్సిలర్ అడబాల సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించినా, సాధారణ నిధులు కేటాయించడం విచారకరమన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి శంఖు స్థాపన చేసిన అయినాపురం, కాట్రేనికోన రోడ్డుకు రెండేళ్ల గడిచినా ఇప్పటికీ పనులు చేపట్ట లేదని చెప్పారు. సోమిదేవర పాలెంలో ఎస్‌సి కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. 19వ వార్డు కౌన్సిలర్ సౌజన్య వార్డులో ఇంటి పన్నులు వసూళ్ల చేయడంలో అలసత్వం వహిస్తున్నారని చెప్పారు. అనంతరం అక్టోబర్ నెలకు సంబంధించి 1వ పద్దు నుంచి రూ.8 లక్షల 40 వేల 591, 2వ పద్దు నుండి రూ.5 లక్షల 89 వేల బిల్లులను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో కమిషనర్ జి.లోవరాజు, మేనేజర్ నూకరాజు, టిపిఒ కె.మంజుల, శానిటరీ సూపర్వైజర్ సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

నగర పంచాయతీ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

ద్వారపూడిలో 'బాబు ష్యూరిటీ..'

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి గ్రామంలో 4వ రోజు 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జనసేన, టిడిపి శ్రేణులతో కలసి ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఇంటింటికీ వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి ఎన్నికల ప్రణాళికను ప్రచారం చేశారు. టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులు, పిల్లలను పాఠశాలలకు పంపే తల్లుల కోసం పథకాలను ప్రవేశపెట్టారని వాటి ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని వివరించారు. రానున్న ఎన్నికల్లో అధికార వైసిపి ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ వేగుళ్ల

ఉప్పలగుప్తంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 17 రకాల సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ఉప్పలగుప్తం పంచాయితీ కార్యాలయం వద్ద సోమవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కడిమి చిన్నవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ హెల్త్ కార్డులను జెడ్‌పిటిసి గెడ్డం సంపదరావు అందజేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి ఎల్.నాగార్జున ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోకా శ్రీను, ఎంపిటిసి చిక్కం త్రినాథ్, ఇఒపిఆర్‌డి, కెఎస్.గౌరీ కుమారి, వ్యవసాయ అధికారి జి.కుమార్‌బాబు, పంచాయతీ కార్యదర్శి తిక్కిరెడ్డి రామకష్ణ తదితరులు పాల్గొన్నారు. గొల్లవిల్లిలో సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దోనిపాటి బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ కార్డులు అందజేస్తున్న జెడ్‌పిటిసి సంపదరావు

ఎంపిపి దొమ్మేటికి పలువురి పరామర్శ

ప్రజాశక్తి - అంబాజీపేట

డెంగ్యూ జ్వరంతో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అంబాజీపేట ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావును సోమవారం పలువురు నేతలు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అయినవిల్లి ఎంపిపి నాగలక్ష్మి వెంకటరమణ (పండు), శంకరాయగూడెం సర్పంచ్ బొక్కా కామేశ్వరరావు, విలస సొసైటీ చైర్మన్ కనకరాజు, పాటి వెంకటరమణ, తదితరులు పరామర్శించారు.

ఎంపిపిని పరామర్శిస్తున్న నాయకులు

లింగ వివక్షపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-ఆలమూరు

మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉమాశ్రీ అధ్యక్షతన ఇన్‌ఛార్జి ఎపిఎం ఎం.ధనరాజు ఆధ్వర్యంలో సోమవారం లింగ వివక్షపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్వాక్రాకు చెందిన గ్రామ సంఘాల ప్రతినిధులైన ప్రెసిడెంట్, సెక్రటరీల యొక్క విధులు, వారు అనుసరించాల్సిన బాధ్యతలు, సంఘాల ఆవశ్యకత, వాటి సేవలు, బాల్యవివాహాలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, పౌష్టికాహార లోపాలు వంటి వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ క్రాంతి పథం సిసిలు సుబ్బారావు, భీమరాజు అకౌంటెంట్ కుమార్ పాల్గొన్నారు.

ర్యాలీలో మాట్లాడుతున్న ధనరాజు

లబ్ధిదారులకు భూహక్కు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

అసైన్డ్ భూముల లబ్ధిదారులు ఎప్పటినుంచో పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించింది. మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో 2003లో ప్రభుత్వం ద్వారా డి పట్టాలు పొందిన 22 మంది లబ్ధిదారులకు 32.62 ఎకరాలకు సంబంధించి భూ హక్కు పత్రాలను ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ ఐ.కిషోర్ మాట్లాడుతూ 2003లో డి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారుల్లో ఏ విధమైన అన్యాక్రాంతం చేయకుండా లబ్ధిదారులే సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఆ 22 మంది లబ్ధిదారులను గుర్తించి భూ హక్కు పత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. తహశీల్దార్ ఎస్.పోతురాజు, ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, రాయుడు గంగాధర్ పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ట్రినిటీ హైస్కూలు విద్యార్థులకు సోమవారం వినియోగదారుల చట్టం - 2019పై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం వి.భరత్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ వినియోగదారుల చట్టంపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. అనంతరం వినియోగదారుల చట్టంపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన ర్యాలీ

జాతీయ వాలీబాల్ పోటీలకు మాధురి ఎంపిక

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

జాతీయ స్థాయి సెంట్రల్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలకు గొల్లవిల్లి వాలీబాల్ క్లబ్ క్రీడాకారిణి వీరవల్లి మాధురి ఎంపికైంది. జెఎన్‌టియు ఎపి తరపున మాధురి ఈ పోటీలలో పాల్గొననుంది. ఏలూరు సిఆర్.రెడ్డి కాలేజీలో జరిగిన పోటీల్లో మాధురి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యింది. మాధురి గొల్లవిల్లికి చెందిన వైసిపి కార్మిక విభాగం మండల అధ్యక్షుడు వీరవల్లి చినబాబు కుమార్తె. ఈ సందర్భంగా గొల్లవిల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో మాధురిని అభినందించారు. జాతీయస్థాయి పోటీలకు మాధురి ఎంపిక పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపిపి దంగేటి అచ్యుత జానకి రాంబాబు, జెడ్‌పిటిసి గెడ్డం సంపదరావు, గొల్లవిల్లి సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, ఎంపిటిసి దోనిపాటి బాలమ్మ, వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వాలీబాల్ శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన పీడీలు గొలకోటి ఫణీంద్ర, డి.సరస్వతి, వి.విజయభాస్కర్‌ను వారు అభినందించారు.

పోటీలకు ఎంపికైన మాధురి

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

విద్యార్థినులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి -ఐ.పోలవరం

మాలమహానాడు జిల్లా కార్యదర్శి రేవు శ్రీను ఆధ్వర్యంలో ఎస్‌సి బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పరమట సుబ్బలక్ష్మి ట్రస్ట్ ద్వారా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలు, పెన్నులు, ఇతర విద్యాసామాగ్రిని టి.కొత్తపల్లి సొసైటీ చైర్‌పర్సన్ వడ్డి గౌతమ్ సోమవారం పంపిణీ చేశారు. పలువురు వక్తలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, జీవిత చరిత్ర గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పండు మురళి, వడ్డి నాగేశ్వరరావు, పుల్లెపు వెంకటేశ్వరరావు, వత్సవాయి రమేష్ రాజు, పండు అప్పలస్వామి, మట్టపర్తి సురేష్, యలమంచిలి సురేష్, ములపర్తి కాంతారావు, విప్పర్తి సత్యనారాయణ, గుత్తాల ప్రసాద్, పులపకూర తణుకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికునికి పాము కాటు

ప్రజాశక్తి - గోపాలపురం

తాళ్లపూడి మండలం అన్నదేవరపేటకు చెందిన చాకర్ల జయరాజు అదే పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా చెత్తను తొలగించే క్రమంలో కలిపై తాచుపాము కాటుకు గురయ్యాడు. వెంటనే అతన్ని గ్రామంలో పిహెచ్‌సికి తరలించారు. అక్కడ యాంటీ వీనం ఇచ్చి మెరుగైన వైద్యం కోసం గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. డాక్టర్ చైతన్యరాజు వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన తెలిపారు.

డంపింగ్ యార్డ్ లో అలుముకున్న పొగ

డంపింగ్ యార్డ్‌కు నిప్పు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మున్సిపల్ కార్యాలయం రోడ్డులోని డంపింగ్ యార్డుకు సోమవారం సాయంత్రం నిప్పంటుకుంది. దీంతో మంటలు ఎగిసిపడటంతో పాటు ధారాళంగా పొగ వ్యాప్తి చెందడంతో ఆందోళన చెందిన స్థానికులు మున్సిపల్ అధికారులకు ఫోన్ చేశారు. వారి సమాచారం మేరకు అగ్నిమాపక అధికారులు అక్కడకు చేరుకున్న మంటలను అదుపు చేశారు.

ఉమా రామలింగేశ్వరాలయంలో ఎంపిపి శ్రీనివాస్ పూజలు

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఇప్పనపాడులో ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష బిళ్వార్చన, కుంకుమార్చన హోమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి రామకృష్ణ, త్రిశూల శ్రీనివాస్, చింతపట్ల మల్లిబాబు, గంధం సూరిబాబు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తంలో మహిళా సమాఖ్య ర్యాలీ

గృహ హింసకు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

బాల్య, బలవంతపు వివాహాలు గృహ హింసను కలిసికట్టుగా వ్యతిరేకిస్తామంటూ ఉప్పలగుప్తంలో సోమవారం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జెండర్ హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సమాన విద్య ఎదుగుదల కోసం సమాన అవకాశం కల్పిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ముడకల లక్ష్మి, వెలుగు ఎపిఎం, జి.భూపతి వర్మ, సిసి బి.సత్యనారాయణమ్మ, విఒఎలు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ

స్పందనకు ఆరు దరఖాస్తులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రం మంజూరు, ఇంటి పన్ను, వీధి దీపాల ఏర్పాటు, వృద్ధాప్య పెన్షన్ మంజూరు, భూ తగాదాల పరిష్కారానికి దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ సుధా సాగర్, ఇతర రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 120/2022

Between:
శ్రీమతి పెనుమాల లక్ష్మి నరసు -వాది
AND
పెనుమాల నరసింహారావు అండ్ అదర్స్ -ప్రతివాదులు

To:
D-1: పెనుమాల నరసింహారావు, తండ్రి: లక్ష్మణస్వామి, H.No. 302, ఇంద్రప్రస్త అపార్ట్‌మెంట్స్, వాకలపూడి, కాకినాడ, కాకినాడ రూరల్ మండలం.

ఈ పై నెంబర్ దావాను వాది మీ పై మీరు వ్రాయించి ఇచ్చిన తనఖా బాకీ అసలు ఫాయిదాలు తాలూకు వసూలు మున్నగు పరిహారములు కోరుచూ దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు సమన్లు నిమిత్తం మరియు మీ హాజరు నిమిత్తం వాయిదా **ది. 08-12-2023వ తేదీ** అయి వున్నది. కావున మీరు వాయిదా రోజున **ఉదయం 10.30 గం॥ ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. అట్లు కాని యెడల మీ పరోక్షమందున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీ కుచ్చర్లపాటి తాతంరాజు
శ్రీ గుత్తుల శ్రీనివాసరావు
అడ్వకేట్స్, ముమ్మిడివరం
ముమ్మిడివరం సెల్: 9440041751
ది.18-11-2023 సెల్:9440528135

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No. 23/2023
O.S. No. 64/2014

Between:
M/s. NSL Krishna Veni Sugars Ltd., Ramakrishnapur Village, rep. by its Authorised Person, N.Bhaskara Rao ...*DHr*
AND
1. Ch.Varahalu, S/o. Sathibabu, age 30 years, Agriculture & Business,.
2. Gudubelli Lova Raju, S/o. Veera Swamy, age 40 yrs, (Both are R/o. Koduru (V), Rowthulapudi (M), Kakinada Dist., ...*JDrs*

పై నెంబరు E.P. లో 1 & 2 JDrs నకు డిక్రీ హోల్డరు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ 1 & 2 JDrs వాటిని ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక త్రిప్పివేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా, **ది. 28-11-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గాని తెలియచేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

పి.రాజు, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9866857216

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No. 28/2023 in
O.S. No. 48/2014

Between:
M/s. NSL Krishna Veni Sugars Ltd., Ramakrishnapur Village, rep. by its Authorised Person, N.Bhaskara Rao ...*DHr*
AND
B.Arjuna Rao and 2 Others ...*JDrs*
JDr No-2:
L.Thrimurthulu, S/o. not known, Major, Agriculture & Business, R/o. Pathakottam Village, Kotananduru Mandal, Kakinada District.

పై నెంబరు E.P. లో 2వ JDr నకు డిక్రీ హోల్డరు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ 2వ JDr వాటిని ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక త్రిప్పివేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా, **ది. 28-11-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గాని తెలియచేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

పి.రాజు, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9866857216

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 410/2023

Between:
ఐతే గుర్రయ్య -వాది
మరియు
ఇసరపు దుర్గారావు -ప్రతివాది

To:
ఇసరపు దుర్గారావు, వయస్సు 41 సం॥లు, S/o. పెంటయ్య, మున్సిపల్ ఉద్యోగి, R/o. డో.నెం. 16-33-65, సాంబమూర్తి నగర్, జ్యోతుల కాలనీ, కృష్ణుని గుడి దగ్గర, కాకినాడ, కాకినాడ జిల్లా. -ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 18-12-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలంగా తీర్మానించబడును.

యనమల రామం
కాకినాడ అడ్వకేట్, కాకినాడ
20-11-23 సెల్: 9848442583

IN THE COURT OF THE 3RD ADDL. DISTRICT JUDGE : KAKINADA

I.A. No. 436/2020
A.S.S.R. 1256/2020

Between :
SALADI TIRUPATHI VENAKTA SATYA SURYA PRAKASA RAO,
S/o. Veeraswamy, Hindu, Aged 58 Years, R/o. D.No. 76-4-32/4, Flat No. C2, Krishna Sai Apartments, Gandhipuram - 2, Rajahmundry. ...Petitioner / Appellant
and
SUNKARA PALLAM RAJU,
S/o. Veera Venkata Satyanarayana, Aged 38 Years, R/o. D.No. 17-1-46/1, Parlovapeta, Kakinada. ...Respondent / Plaintiff

పై నెంబరు పిటీషనులో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు / సమన్లు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 05-12-2023వ** తేదీకి వాయిదా వేసినారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

M.R. SHARIEF
P. SATISH KUMAR
N. SATYANARAYANA
Advocates
#12-2-25, Dantuvari Street, KAKINADA. Cell: 9948666679

మహారాజశ్రీ రాజమండ్రి 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 378/2023 in
O.S. 380/2016

Between:
దాసరి నానాజీ
-*పిటీషనర్ (4వ ప్రతివాది)*
మరియు
తోట శ్రీనివాసరావు వగైరాలు

To:
R-3: కాట్రాడ సీతారామ వెంకట సత్య నాగలక్ష్మి విజయకుమారి, W/o. కొల్లపర్తి వీర రాఘవులు, డో.నెం. 1-28, పొన్నమండ విలేజ్, రాజోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
R-4: కాలెపు సత్య మురళీధర్, S/o. మోహన్‌కృష్ణ, డో.నెం. 49-2-69, సుబ్బారావుపేట, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా.

నోటీసు

సదరు పై నెంబర్లు గల పిటీషన్లలో మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపించిను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. దీని కారణంగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు ప్రజాశక్తి పత్రికలో ప్రచురించుటకు ఉత్తర్వులు జారీ చేసినారు. మీకు నోటీసు ప్రజాశక్తి పత్రికలో ప్రచురించి పై పిటిషన్ **ది. 4-12-2023 సంవత్సరం తేదీన** వాయిదా అయివున్నదని, సదరు వాయిదాకు మీరు కోర్టుకు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియచేయవలసిందిగా ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది. సదరు వాయిదా రోజున మీరు కోర్టుకి హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

రాజమండ్రి **కె.వెంకట్రావు**
25-11-2023 **కె.శ్రీరామ మనోహర్**
పిటిషనరు (4వ ప్రతివాది) తరపు న్యాయవాదులు
సెల్: 9440254625

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కొవ్వూరు

E.A. No. 13/2023
E.P. No. 164/2010
O.S. No. 115/2005

Between:
చంద్రు వీర వెంకట సత్యన్నారాయణ -*పిటీషనరు/ DHr*
AND
1) మారెడ్డి వెంకట సత్యవతి (Since died)
2) మారెడ్డి సత్యన్నారాయణ (died)
3) మారెడ్డి త్రినాధ అప్పారావు
4) మారెడ్డి వినీల
-రెస్పాండెంట్లు/ JDr's & 3 & 4 Proposed Legal Representaives of 1st JDr

To:
మారెడ్డి వినీల, D/o. సత్యన్నారాయణ, హిందు, వయస్సు 35 సం॥లు, అవివాహిత, R/o. భీమోలు గ్రామం, గోపాలపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా.

ప్రకటన

పై నెంబరు E.P గ్రంధములో మొదటి JDr చనిపోయినందున మిమ్మల్ని మారెడ్డి వెంకట సత్యవతి వారసులుగా చేర్చమనీ కోరుతూ దాఖలు చేసిన పై నెంబరు పిటీషనులో 4వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా, రిజిష్టర్ పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా బుద్ధిపూర్వకముగా Avoid చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా పై పిటీషను E.A. No. 13/2023 in E.P. No. 164/2010 in O.S. No. 115/2005 లో మీ హాజరు నిమిత్తం **ది. 8-12-2023 సం॥** తేదీనకు వాయిదా అయివున్నదని, పై పిటీషనులో మీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల పై కోర్టులో పై **తేదీన ఉదయం 10.30 ని॥ల** లగాయితూ స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు శ్రీ కోర్టు వారు పై పిటీషనును తీర్మానించుదురనీ యిందుమూలముగా తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
సిహెచ్.వెంకటేశ్వరరావు
సిహెచ్.దత్తకృష్ణ నిఖిత్
కొవ్వూరు పిటీషనరు తరుపు అడ్వకేట్లు
21-11-2023 రాజమండ్రి